తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# ఇళ్ల నిర్మాణాలకు రుణాలు సరళీకృతం

- కాలనీల్లో మౌళిక సౌకర్యాలకు ప్రాధాన్యత
- జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్



చిత్తూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త: ఇళ్ళ నిర్మాణాలకు మంజూరు చేసే రుణాలను మరింత సరళీకృతం చేయాలని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ సోమవారం లేఅవుట్ల వారీగా ఇళ్ళ నిర్మాణాల్లో సాధించిన ప్రగతిపై ఎంపిడిఓలు, ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో జెసి మాట్లాడుతూ డిసెంబర్ 21 నాటికి ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించాల్సి వుందన్నారు. ప్రతి మండలంలో ఒక కాలనీను ఎంపిక చేసి అక్కడ పూర్తి స్థాయిలో ఇళ్ళ నిర్మాణాలు చేపట్టి మిగిలిన కాలనీల్లో నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను జెసి ఆదేశించారు. జిల్లాలో 72,272 ఇళ్ళ నిర్మాణాలు చేపట్టడం జరిగిందని ఇందులో 11,761 ఇళ్ళ నిర్మాణాలు బిబిఎల్ స్థాయిలో వున్నాయన్నారు. బిబిఎల్ స్థాయిలో వున్న నిర్మాణాలకు రుణాలు మంజూరు చేసి నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. కాలనీల్లో ఇప్పటికే మౌళిక వసతుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఎక్కడైనా ఇప్పటికీ మౌళిక వసతులు అవసరం వుంటే అక్కడ సత్వరం చేపట్టి పూర్తి చేయాలన్నారు. ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాల్సిన కాలనీలను ఇప్పటి నుండి గుర్తించి పూర్తి స్థాయిలో ఇళ్ళ నిర్మాణాలు జరిగేలా చూడాలని అధికారులను జెసి ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి పద్మనాభం, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఐఐటీకి ఇస్రోతో సత్సంబంధాలు

- షార్‌లో ముగిసిన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు
- షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్





ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల్లో ప్రసంగిస్తున్న షార్ డైరెక్టర్



శ్రీహరికోట (తడ), అక్టోబర్ 10 ప్రభాతవార్త : విద్యావ్యాప్తి కోసం ఐఐటీ ఎంత ముఖ్యమో దానికి ఇస్రోతో కూడా అంత సత్సంబంధాలు ఉన్నట్లు తిరుపతి ఐఐటీ డైరెక్టర్ డాక్టర్ కలిదిండి ఎస్.సత్యనారాయణ తెలిపారు. అంతరిక్ష విజ్ఞానం, పరిశోధనలు, ప్రయోగాల వల్ల ప్రపంచానికి అందుతున్న వివిధ సౌకర్యాల గురించి వివరిం చారు. ఈ ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలలో ఎందరో సామాన్యులు, విద్యార్థులు ఆసక్తి చూపించడం సంతోషకరమ న్నారు. భారతదేశంలో అంతరిక్ష విజ్ఞానం అభివృద్ధి చెందడానికి కారకులైన విక్రమ్‌సారాబాయ్, సతీష్‌ధవన్, అబ్దుల్‌కలామ్‌ల నుంచి నేటి ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ దాకా చేసిన సేవలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. గత ఐదు తరాలుగా తాను అంతరిక్ష పరిశోధనల గురించి తెలుసుకోవడమే కాకుండా ఇస్రో శాస్త్రవేత్తలతో ఎంతో అనుబంధం కలిగి ఉన్నానని చెప్పారు. ఐఐటీకి సంబంధించి ఏర్పడిన గవర్నింగ్ బాడీలో సబ్ కమిటీ ఛైర్మన్‌గా ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కె.రాధాకృష్ణన్ ఉన్నారని, అందులో తాను ఒక మెంబర్‌గా ఉండటం ఎంతో గర్విస్తున్నానని అన్నారు. చెన్నైలో ప్రొఫెసర్‌గా పనిచేసినప్పుడు కూడా ఇస్రో పెద్దలతో మంచి సంబంధాలు కలిగి ఉన్నట్లు చెప్పారు. శ్రీసిటీ ఐఐటీ అభివృద్ధికి అక్కడి యాజమాన్యం, రాష్ట్రప్రభుత్వంతో పాటు ఇస్రో కూడా సహకరిస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షార్ అసోసియేట్ డైరెక్టర్ ఆర్.వెంకట రామన్, కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ డైరెక్టర్, అంతరిక్ష వారోత్సవాల కమిటీ ఛైర్మన్ ఆర్.సెంథిల్‌కుమార్, డిప్యూటీ డైరెక్టర్, షార్ అంతరిక్ష వారోత్సవాల కమిటీ ఛైర్మన్ టి.ఎస్.రఘురామ్, ఎస్ఎఎంసి సభ్యులు, జేసీఎం మెంబర్లు, పలువురు విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ముగిసిన అంతరిక్ష వారోత్సవాలు:**

శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ఈ నెల 4న మొదలైన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు సోమవారంతో ఘనంగా ముగిశాయి. అయితే కార్యక్రమం విజయవంతం కావడంతో కొన్నిచోట్ల మాత్రం ఈ ఉత్సవాలను పెంచారు. సోమవారం శ్రీసిటీ పారిశ్రామికవాడలో, అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభం కాగా, ఒడిస్సాలోని కటక్‌లోనూ వీటిని ప్రారంభించారు. ఈ రెండు చోట్లా మరికొన్నిరోజులు కార్యక్రమాలను పొడిగించనున్నట్లు తెలిసింది. చివరి రోజు ఒడిస్సా రాష్ట్ర గవర్నర్ కూడా అంతరిక్ష వారోత్సవాలలో పాల్గొంటున్నారు. ఇప్పటికే ఒక ముఖ్యమంత్రి, ముగ్గురు గవర్నర్లు ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు -2022లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని షార్‌లో ప్రారంభించిన తర్వాత ఇంత పెద్ద వ్యక్తులు హాజరు కావడం ఇదే ప్రథమం. వీరితో పాటు హైకోర్టు జడ్జిలు, పలు రాష్ట్రాల మంత్రులు, విశ్వవిద్యాల యాల వైస్‌ఛాన్స్‌లర్లు, అనేకమంది ప్రముఖులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆర్యభట్ట, భాస్కర ఉపగ్రహాల నుంచి చంద్రయాన్, మంగళయాన్, రేపు జరగబోయే గగన్‌యాన్‌ల ప్రయోగాల వరకు అంతరిక్ష విజ్ఞానాన్ని సామాన్యుల చెంతకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాలు ఇంత వైభవంగా నిర్వహించడంతో సోమవారం శ్రీహరికోటలోని ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో జరిగిన ముగింపు వేడుక విజయోత్సవ సభలాగా నిర్వహించారు. స్పేస్ మ్యూజియంలో ఆది నుంచి అంతరిక్ష ప్రగతిని తెలియజేసే నమూ నాలు ఆకట్టుకున్నాయి. శ్రీకాళహస్తి, నాయుడుపేట, గుమ్మిడి పూండి, సూళ్లూరుపేట, తడ ప్రాంతాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు శ్రీహరికోటకు తరలివచ్చారు. వీరికి బహు మతులు, జ్ఞాపికలు పంచిపెట్టారు. శ్రీహరికోటలోని వివిధ విభాగాల డైరెక్టర్లు, సీజీఎంలు, జీఎంలు, ఉత్సాహవంతులైన ఇతర శాస్త్రవేత్తలు, అధికారులను దక్షిణ భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు పంపి అక్కడి ప్రముఖులు, విశ్వవిద్యాలయాలు, కళాశాలల వారితో సమన్వయ పరిచి ఈ కార్యక్రమాలను విజయవంతం చేశారు. సోమవారం ముగింపు వేడుకల్లో ఉత్సాహవంతులైన శాస్త్రవేత్తలతో పాటు కార్యక్రమాల నిర్వాహకులలో దివ్యాంగులైన శాస్త్రవేత్తలు కూడా కొందరు పాల్గొని తమ ఉత్సాహాన్ని ప్రదర్శించారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్న తర్వాత ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను ఇంత ఘనంగా జరుపుకున్నామని షార్ కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. యువ మేధావులను తయారు చేసుకోడానికి ఈ వారంరోజుల కార్యక్రమాలు ఉపయోగపడ్డా యన్నారు. ఆజాదీకీ అమృత్ మహోత్సవాలలో ఇంత గఘనమైన కార్యక్రమాలు షార్ ఆధ్వర్యంలో జరపడం సంతోషంగా ఉందని ఇటీవలే అసోసియేట్ డైరెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న ఆర్.వెంకట రామన్ పేర్కొన్నారు. మారుమూలన ఉన్న పాండిచ్చేరిలోని కరైకల్‌లో చుట్టుపక్కల ఐదు జిల్లాల నుంచి ఐదువేల మందికి పైగా విద్యార్థులు అంతరిక్ష వారోత్సవాలలో పాల్గొన్నారు.

**అంతులేని ఆనందంతో విద్యార్థులు :**



శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో సోమవారం చిన్నారుల కేరింతలు ప్రతిధ్వనించాయి. షార్‌లో ఆర్‌హెచ్ 560 సౌండింగ్ రాకెట్ ప్రయోగాన్ని పాఠశాల విద్యార్థులు దగ్గరుండి వీక్షించారు. సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ వద్ద ఉదయం 11.41 గంటలకు ఆర్‌హెచ్ 200లో ఈ రాకెట్‌ను ప్రయోగించారు. ఉపగ్రహాలను మోసుకెళ్లే రాకెట్ ప్రయోగంలాగానే ఒకవైపు మైకులో కౌంట్‌డౌన్‌ను సెకన్లకు తగ్గిస్తుండగా, జీరో రావడ ంతో వందలాది మంది పిల్లలు కేరింతలు, హర్షధ్వా నాలతో రాకెట్ ప్రయోగాన్ని స్వాగతించారు. ఈ మినీ రాకెట్ అంతరిక్షంలోని సుమారు 10 కిలో మీటర్ల దూరానికి కేవలం 6 సెకన్లలో దూసుకెళ్లింది. ఇలా ఎగిరి అలా కనుమరుగైనప్పటికీ ఆ ఆనందం వర్ణనాతీతం. కేవలం 500 మీటర్ల దూరం నుంచి ఈ రాకెట్ ప్రయోగాన్ని వీక్షించారు. తిరువళ్లూరు, తిరుపతి జిల్లాలకు చెందిన వందలాది మంది విద్యార్థులకు ఈ సారి షార్‌ను సందర్శించే అవకాశం కల్పించారు. వారందరికీ గత వారంరోజులుగా వ్యాసరచన, వకృత్వం, డ్రాయింగ్ వంటి పోటీలు నిర్వహించి విజేతలకు షార్ అధికారుల ద్వారా బహుమతులు అందజేశారు. షార్‌లోని స్పేస్ మ్యూజియంను సిద్ధం చేసి సందర్శనకు అనుమతిచ్చారు. శ్రీహరికోట ప్రధాన ద్వారం వద్ద పెద్దవైన రాకెట్ నమూనాల వద్ద నిలబడి విద్యార్థులు, వారితో పాటు వచ్చిన టీచర్లు, తల్లిదండ్రులు ఫొటోలు, సెల్ఫీలు తీసుకున్నారు. షార్ మొత్తం కోలాహలంతో నిండిపోయింది.

# కాణిపాకం ఈఓగా రాణా ప్రతాప్.. బాధ్యతలు స్వీకరణ



ఈఓగా బాధ్యతలు స్వీకరిస్తున్న రాణా ప్రతాప్

కాణిపాకం, అక్టోబర్ 10 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం ఇన్‌చార్జి ఈఓగా ఎస్.రాణా ప్రతాప్‌ను సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆలయ ఈఓగా పనిచేస్తున్న ఎంవి.సురేష్‌బాబును స్వామివారి ప్రత్యేక అభిషేకం టిక్కెట్ ధర పెంపు వివాదం నేపథ్యంలో శాఖాపరమైన చర్యల్లో భాగంగా ఆలయ ఇన్‌చార్జి ఈఓ బాధ్యతల నుండి ఆకస్మికంగా తప్పించి కాకినాడ ఆర్‌జెసీగా మాత్రమే పరిమితం చేస్తూ ఈనెల 7న దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీనితో దేవాదాయశాఖ కర్నూలు ఇన్‌చార్జి డిప్యూటీ కమీషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న రాణా ప్రతాప్‌కు కాణిపాకం దేవస్థానం ఈఓగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ కమీషనర్ డాక్టర్ హరి జవహర్‌లాల్ ఉత్వర్వులు జారీ చేశారు. ఈమేరకు రాణా ప్రతాప్ సోమవారం కాణిపాకం ఆలయ ఈఓగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టక ముందు ఆలయంలో స్వామివారిని దర్శించుకోగా ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి స్వామివారి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయన ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డితో కలసి ఈఓ కార్యాలయంకు చేరుకుని ఈఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా నూతన ఈఓను ఆలయ ఛైర్మన్ మోసహన్‌రెడ్డి, దేవస్థానం అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈకార్య క్రమంలో ఆలయ ఈఈ వెంకట నారాయణ, ఏసీ కస్తూరి, ఆలయ ప్రధాన అర్చకులు ధర్మేశ్వర్ గురుకుల్, ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, కృష్ణారెడ్డి, దేవాదాయ శాఖ కాంట్రాక్టర్ శ్రీధర్‌రెడ్డిలతో పాటు ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

**ఉన్నదాని కంటే ఉన్నతంగా అభివృద్ధికి కృషి చేస్తా: నూతన ఈఓ**



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంను ప్రస్తుతం ఉన్నదాని కంటే ఉన్నతంగా అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని నూతన ఈఓ ఎస్.రాణా ప్రతాప్ అన్నారు. ఆలయ ఇన్‌చార్జి ఈఓగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాణిపాకం స్వామివారికి సేవకుడిగా ఈఓగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఆలయ ఈఓగా సామాన్య భక్తులకు కావలసిన మెరుగైన వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఆలయ పాలక మండలి సలహాలు. సూచనలు తీసుకుని ఆలయ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళతానని తెలిపారు. సామాన్య భక్తులకు మెరుగైన వసతులు కల్పనకు, సుపరపాలన అందించడానికి అందరూ సహకరించాలని

# పెరటాసి రద్దీ తగ్గాక...టైమ్‌స్లాట్ టోకెన్లు !

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

సామాన్యభక్తులకు టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు జారీకి టిటిడి సిద్ధమవుతోంది. ఇందుకు పెరటాసి మాసం భక్తుల రద్దీ తగ్గుముఖం పడితే తిరుపతిలో టైమ్‌స్లాట్ జారీకి చర్యలు తీసుకునే దిశగా చూడనున్నారు. "ఏడుకొండలవాడ వేంకటరమణా...ఆపదమొక్కులవాడ అనాథరక్షకా గోవిందా... గోవింద"అంటూ తిరుమలేశుని దర్శనం కోసం వచ్చే సామాన్యభక్తులకు మరింత సంతృప్తికరంగా, సాఫీగా దర్శనం చేయించేందుకు వీలుగా టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు జారీ చేయాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి గత నెలలో బోర్డు సమావేశంలో ప్రకటించారు. బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత కార్యాచరణ రూపొందిస్తామన్నారు. అయితే పెరటాసి మాసం భక్తుల విపరీత రద్దీతో కొంత ఆలస్యంకానుంది. రోజుకు 20వేల వరకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీకి శ్రీనివాసం, భూదేవికాంప్లెక్స్‌తో పాటు టిటిడి సత్రాల్లో కౌంటర్లను నడపనున్నారు. భక్తులు తమకు సంబంధించి ఆధార్‌కార్డుతో తిరుపతికి వస్తే టైమ్‌స్లాట్ దర్శన టోకెన్లు జారీచేస్తారు. సామాన్యభక్తుల నుంచి వస్తున్న విజ్ఞప్తులతో మళ్ళీ టైమ్‌స్లాట్ సర్వదర్శన టోకెన్లు జారీకి టిటిడి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నేడు తిరుమలలో జరిగే "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమంలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

**-తిరుపతిలోనూ వసతి:**

వెంకన్న దర్శనానికి దేశం నలుమూలల నుంచి తిరుపతికి చేరుకుని టైమ్‌స్లాటెడ్ టోకెన్లు పొందిన భక్తులు వీలైనంతవరకు తిరుపతిలోనే వసతి పొందాలని టిటిడి అధికారుల విజ్ఞప్తి. తిరుమలలో ఉన్న అతిధిగృహాలు, కాటేజీల గదులు 30వేలమంది వరకు మాత్రమే బసకల్పించే వీలుంది. ఆ పై భక్తులు కొండకు వస్తే వసతి కష్టంగామారింది. ఈ నేపథ్యంలో తిరుపతిలోని టిటిడి శ్రీనివాసం వసతి సముదాయం, మాధవం, విష్ణునివాసం, టిటిడి సత్రాలు తదితర చోట్ల భక్తులు గదులు తీసుకుని బసచేయాలని సూచనలు చేస్తున్నారు. త్వరలో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేయనుండటంతో మరింతమంది భక్తులు తిరుపతికి చేరుకునే వీలుంది.

# ప్రభుత్వ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత

- పాఠశాలల్లో త్వరితంగా నాడు-నేడు పనులు - కలెక్టర్ హరినారాయణన్



చిత్తూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం స్పందన, గ్రామ, వార్డు సచివాలయాల నిర్మాణాలు, గడప గడపకు మన ప్రభుత్వం, ఇళ్ళ నిర్మాణాలు, పాఠశాలల్లో నాడు-నేడు పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఈ పనులను త్వరితంగా పూర్తి చేయాలని కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుండి సోమవారం కలెక్టర్ హరినారాయణన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తహసిల్దార్లు, ఇంజనీర్లు, మండల విద్యాశాఖ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులకు ఇప్పటి వరకు 400 కోట్ల రూపాయలు మంజూరు అయితే 65 కోట్ల రూపాయల నిధులు మాత్రమే ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 15 శాతం నిధులు మాత్రమే ఖర్చు చేసి వున్నారని పనులు పూర్తి చేయడానికి ఆరు నెలలు మాత్రమే గడువు వుండటంతో వేగంగా పనులు పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. అలాగే జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు పరిశీలించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. అలాగే ఎంఓయులు ఎవైనా పెండింగ్‌లో వుంటే హెడ్మాస్టర్లు అప్‌లోడ్ చేయాలని లేకుంటే రివాల్వింగ్ ఫండ్ రాదన్నారు. అదనపు క్లాస్ రూమ్ నిర్మాణాల పనులు అప్‌లోడ్ చేయాల్సి వుందని, దీనిని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 118 పాఠశాలలకు రివాల్వింగ్ ఫండ్ రావడం జరిగిందని, మరో 41 పాఠశాలలకు పెండింగ్‌లో వుందన్నారు. పాఠశాలల్లో మైనర్ రిపేర్లు, ఫ్లోరింగ్, అదనపు గదుల నిర్మాణ పనులు ఆపకుండా మరింత వేగవంతం చేయాలన్నారు. సిమెంట్ అందుబాటులో లేకుండా ప్రక్క పాఠశాలల నుండి 50 బస్తాలు తీసుకొని వచ్చిన తరువాత ఆ పాఠశాలలకు సర్దుబాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించి ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఒకే కాంపౌండ్ వాల్‌లో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు వుంటే వాటికి కావాల్సిన సౌకర్యాలను కొన్నింటిని సంయుక్తంగా చేసుకోవచ్చునన్నారు. రెండు పాఠశాలల హెడ్మాస్టర్లు సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఎపిసి వెంకట రమణారెడ్డి, డిఇఓ శ్రీరామ్ పురుషోత్తం, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్ఓగా వెంకటేశ్వరరావు

చిత్తూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా వై.వెంకటేశ్వర్‌రావు నియమితు లయ్యారు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో జనరల్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తున్న వై.వెంకటేశ్వర్ రావును ప్రభుత్వం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం తిరుపతి జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరి ఇన్‌ఛార్జీ డిఎంహెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా డిఎంహెచ్‌ఓగా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ శ్రీహరిని జిల్లాల పునర్విభజన అనంతరం ప్రభుత్వం తిరుపతి జిల్లా డిఎంహెచ్‌ఓగా నియమించింది. చిత్తూరు జిల్లా డిఎంహెచ్‌ఓగా ప్రభుత్వం ఎవరిని నియమించకపోవడంతో తిరుపతి జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరి ప్రస్తుతం ఇన్‌ఛార్జీ డిఎంహెచ్‌ఓగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం చిత్తూరు జిల్లాకు నూతన డిఎంహెచ్‌ఓగా డాక్టర్ వై.వెంకటేశ్వర్‌రావును నియమించడంతో ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

## వర్షంతో అన్నదాతలు హర్షం...

# రబీ సాగుకు సమాయత్తం



తొట్టంబేడు, అక్టోబర్ 10 ప్రభాతవార్త : జిల్లాలోని తూర్పు మండలాలు ధాన్యాగారాలుగా పేరుగాంచాయి. తూర్పు మండలాలకు సాగునీరు, తాగునీటికి ప్రాముఖ్యమున్న తెలుగుగంగ కాలువ ఉంది. అయితే ఇటీవలే గంగ కాలువ నుంచి నీటిని విడుదలచేశారు. ఇటు చెరువులకు సాగుకు నీరు. తమిళ ప్రజలకు తాగునీరు కోసంతో పాటు ఈఏడాది కొత్తగా బ్రాంచి కాలువలకు కూడా నీటిని విడుదలచేశారు. గత పది రోజుల క్రితం శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో ఓమోస్తరు వర్షం పడింది. అయితే చెరువులకు నీరు చేరలేదు. తెలుగుగంగ కాలువలో నీటిని విడుదల చేయడంతో ప్రస్తుతం చెరువులు నిండుతున్నాయి. దీంతో రబీసీజన్‌కు అన్నదాతలు కొందరు దక్కులుదున్ని సిద్దమవుతుండగా మరికొందరు ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టి సారించి వంకాయ, బెండలతో పాటు మరికొందరు టమోటా పంటలు వేసేందుకు చర్యలుతీసుకుంటున్నారు. శ్రీకాళహస్తిలో సోమవారం 7.6మి.మీ, తొట్టంబేడు మండలంలో 8.6మి.మీ, బుచ్చినాయుడుకండ్రిగలో 28.2.మి.మీ, ఏర్పేడులో 3.2మి.మీ, కెవిబిపురంలో 26.2మి.మీ, రేణిగుంటలో 21.0మి.మీ వర్షపాతం నమోదైంది. పదిరోజుల్లో ఒక్క తొట్టంబేడు మండలంలోనే 50.0మి.మీ వర్షపాతం నమోదైంది.

**వర్షంపైనే అన్నదాతల ఆశలు:**

దేశానికి వెన్నెముకగా నిలిచే కర్షకుడి మీద వరుణదేవుడు కనికరించలేదు. ప్రస్తుత రబీ సీజన్ ప్రారంభమవుతోంది. ఇప్పటి వరకు ఓ పది రోజుల పాటు వర్షాలు పడ్డాయి. ఆదివారం కూడా మండలంలోని పలు గ్రామాల్లో వర్షం కురవడంతో అన్నదాతలు దుక్కులు దున్నే పనిలో నిమగ్నమయ్యారు రబీ సీజన్‌లో మండలంలో వరి 4285హెక్టార్లు, వేరుశనగ 251హెక్టార్లు, మిరప, కూరగాయలు తదితర సాగులు 170హెక్టార్లలో సాగుచేస్తున్నారు. ప్రస్తుతం కురిసిన వర్షానికి తూర్పు మండలాల్లో ప్రధానంగా ఉన్న శ్రీకాళహస్తి, బుచ్చినాయుడుకండ్రిగ, కెవిబిపురం, వరదయ్యపాళెం మండలాల్లో అన్నదాతలు సాగుకు సమాయత్తం అవుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ప్రతిరోజు వర్షాలు పడుతున్నాయి. ఇక అన్నదాతలు దుక్కులు దున్ని, నార్లుపోసే పనుల్లో నిమగ్నం అయ్యారు. వర్షంతోపాటు గంగనీరు తోడవడంతో కర్షకులు తమతమ పనుల్లో నిమగ్నమయ్యారు. పెట్టుబడులు ఎక్కువ, దిగుబడి వస్తే పంటకు మాత్రం గిట్టుబాటు ధర లేకపోవడం ఒక్కటే అన్నదాతలను నిరాశకు గురిచేస్తోంది. ఎకరాక పంటకు రూ.30 నుంచి రూ.35వేలు పెట్టుబడులు పెట్టుకోవాల్సి వస్తోంది.

## తగ్గని భక్త జనం...

# సామాన్య భక్తులకు తప్పని తిప్పలు

- 23వేల మంది దర్శనం
- రికార్డు స్థాయిలో అభిషేకాలు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 10 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి లెక్కలేనంత మంది అతిధులు వస్తున్నారు. దాంతో ఈ ఆలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తుల దర్శనం పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది. అతిధుల ముసుగులో దళారులు తమ పబ్బం గడుపుకుంటున్నారు. పేరుకు సంస్కరణలు, రికార్డులు, నమోదులు. అయితే దళారుల దందా యథేచ్ఛగా సాగుతుంది. ఇక్కడి ఆలయంలో లెక్కకు మించి ఎపిఆర్‌ఓలు ఉండటంతో ఎవరు ఎవరిని దర్శనాలకు తీసుకెళుతున్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది. సోమవారం సాయంత్రం అందిన సమాచారం మేరకు 23వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు వివరించారు. సాయంత్రం కూడా ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలకు భక్తులు కిక్కిరిసి కనబడ్డారు. అయితే నిత్యం ఇఓ వికె సాగర్‌బాబు ఆలయంలో పరిశీనలు జరుపుతున్నారు. రాహుకేతుదోష నివారణ మండపాల్లో నిఘా పెట్టారు. అయితే దళారుల దందా కొనసాగుతూనే ఉంది. దొడ్డిదారి పూజలు నిరాటంకంగా సాగుతున్నాయి. ఓ వైపు అధికారులు నిబందనలు ఉల్లఘించినారంటూ 'సస్పెషన్లు' చేస్తునే ఉన్నారు. అయినా ఇక్కడ కట్టడి కావటం లేదు. సామాన్య భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది.

**అభిషేకాల్లో రద్దీ రద్దీ రద్దీ:**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం నిర్వహించే అభిషేకాలకు భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. ఉదయం నుంచే కాకుండా సాయంత్రం నిర్వహించే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలకు రద్దీ ఏర్పడుతుంది. దాంతో అభిషేకాలకు హాజరయ్యే భక్తులు అసంతృప్తితో వెనుదిరుగుతున్నారు. సోమవారం కూడా అభిషేకాలకు సొమ్ములు చెల్లించిన వారు రన్నింగ్ క్యూతో తీవ్ర అసంతృప్తికి గురయ్యారు.

**రాహుకేతుదోష నివారణ పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం రూ.200 దర్శనం టిక్కెట్లుతో 417 మంది, రూ.50ల దర్శనం టిక్కెట్టులో 1571 మంది రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి రూ.500లు టిక్కెట్లు 2150 మంది, రూ.750టిక్కెట్లతో 902, రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన 255 మంది భక్తులు రూ.2500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 199 మంది, రూ.5వేల టిక్కెట్లు 60 కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్నారు. కాగా అభిషేకాలు 131 శనీశ్వరాభిషేకాలు 7, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 43 జరిగినట్లు సమాచారం అందించారు.

## 13న పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్లు

**కుప్పం, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 13న పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. పాలిసెట్ -2022లో అర్హత సాధించిన వారు, సాధించనివారు, టెన్త్ పాసైన వారు స్పాట్ అడ్మిషన్లకు అర్హులన్నారు. అలాగే స్థానిక డా॥ వైసి జేమ్స్ ఎన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సైతం స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని ప్రిన్సిపాల్ జగన్నాథరావు తెలిపారు. వివరాలకు9490309037,9989064100నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## పంటలపై గజరాజుల దాడులు



**రామకుప్పం, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

మండలంలో గత పదిహేను రోజులుగా జంట ఏనుగులు రైతులకు కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయి. పగలు అడవిలో ఉంటూ రాత్రి పంటపొలాలపైవిరుచుకుపడుతున్నాయి.సింగసముద్రంపంచాయతీ జీడి మాకు లపల్లి, కుప్పిగానిపల్లి, చింతమానత్తం గ్రామాల్లో వివిధ పంటలను నాశనం చేశాయి. ఆదివారం రాత్రి రామకుప్పం సమీపంలోని నెర్నిల్లి, కంచిదాసనపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లోస్వీట్‌కార్న్‌పంటనుధ్వంసంచేశాయి. అటవీఅధికారులుఏనుగులదారి మళ్లించాలని రైతులు కోరుతున్నారు.

## విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన చేయాలి : జడ్పీచైర్మన్



**కుప్పంరూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన చేయాలని జడ్పీచైర్మన్ శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం టి.సదుమూరు హైస్కూల్‌లో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. కోఆప్షన్‌సభ్యుడు అప్పు, గుడుపల్లె జడ్పీటిసి కృష్ణమూర్తి, రైతు విభా గంరాష్ట్ర నేత ఈశ్వర్, దాసేగానూరు సర్ప ంచ్ మురుగేష్, ఆనంద్ పాల్గొన్నారు.

## బసవేశ్వరస్వామి ఆలయభూములు దేవదాయశాఖవే



**శాంతిపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

శాంతిపురం మండలం మఠం వద్ద ఉన్న బసవేశ్వరస్వామి ఆలయ భూములు దేవదాయ శాఖకు చెందినవేనని ఆ శాఖ సహాయ కమీషనర్ ఏకాంబరం తెలిపారు. సోమవారం మఠం వద్దగల బసవేశ్వరస్వామి భూములు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ విషయంగా భూముల హద్దులు గుర్తించాలని రెవెన్యూ అధికారులను కోరినట్లు తెలిపారు. త్వరలోనే భూముల వద్ద ప్రభుత్వ బోర్డులు ఏర్పాటుచేస్తామన్నారు. కార్యక్రమంలో కురబ సంఘం నేతలు ఆరేళ్ల జయప్ప, మునిరత్నం గౌడ్, శ్రీరాములు, బత్తిరామప్ప, వెంకటరామేగౌడు, చలపతి, గోవిందరాజులు, వేణప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా సీనియర్ నేత మృతి

**రామకుప్పం, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

ఉన్సిగానిపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కృష్ణాచారి అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన మృతి పట్ల పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబంకు ధైర్యం చెప్పారు. కాగా కృష్ణాచారి మృతదేహంకు మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు,టిడిపిఇన్‌చార్జ్‌పిఎస్‌మునిరత్నం, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, స్థానిక నేతలు నివాళులు అర్పి ంచారు.

## నాడు-నేడు పనులు వేగవంతం చేయండి



**పెద్దపంజాణి అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

మండలంలో నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని ఎంఈఓ హేమలత సూచించారు.సోమవారం కొత్తముద్దేపల్లి, లింగాపురం, బ్రాహ్మణపల్లి పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు,పాఠశాల కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే



**ఐరాల, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

గడప గడపకు కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కరించనున్నట్లు పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్. బాబు అన్నారు. సోమవారం మండలంలోని ఎం.పై పల్లె గ్రామ సచివాలయ పరిధి లోని ఎం.పైపల్లె, మోటకంపల్లె, చామంతి ఒడ్డిపల్లె, బలిజపల్లె తదితర గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ నిర్మలాదేవి, తహశీల్దార్ సుశీల, మండల వైకాపా కన్వీనర్ పట్నం బుజ్జిరెడ్డి, వైస్ ఎంపీపీ రోజాలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫిక్సెడ్ డిపాజిట్లపై అధిక వడ్డీ

**చౌడేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

ఫిక్సెడ్ డిపాజిట్లపై కెనరా బ్యాంకు ఆకర్షణీయమైన వడ్డీ అందిస్తుందని చౌడేపల్లి కెనరా బ్యాంకు బ్రాంచి మేనేజర్ ఉమాశంకర్‌రెడ్డి తెలిపారు. డిపాజిట్లపై ఏ బ్యాంకు అందివ్వని వడ్డీని కెనరా ఇస్తోందన్నారు. సాధారణ పౌరులు 666రోజులు ఫిక్సెడ్ డిపాజిట్లు చేస్తే 7శాతం, సీనియర్ సిటిజన్లకు 7.5శాతం వడ్డీ సౌకర్యం కల్పిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు.

## టిడిపీ కార్యకర్త మృతి!

**పెద్దపంజాణి అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

మండలంలోని వీరప్పల్లి పంచాయతీ వీరప్పల్లి గ్రామానికి చెందిన సీనియర్ టిడిపీ కార్యకర్త తలారి క్రిష్ణప్ప అనారోగ్యం కారణంగా మృతి చెందారు.విషయం తెలుసుకున్న మండల తెలుగుదేశం నాయకులు సుధాకర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద్, మండల ప్రధాన కార్యదర్శి చలపతి,ఎంపిటిసీ కెళవాతి సుబ్రమణ్యం, గంగప్ప, మోహన్‌రెడ్డి,వేమారెడ్డి,తుర్లపల్లి బాలాజీ,కార్యకర్తలు ఆయన భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## పేదల సంక్షేమమే సిఎం లక్ష్యం : ఎమ్మెల్సీ



**కుప్పం, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

పేదల సంక్షేమమే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ పేర్కొన్నారు. సోమవారం మల్లానూరు పంచాయతీలోని పలు గ్రామాల్లో గడపగడపకు మీ ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజల ఇళ్ల వద్దకే నేరుగా వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అర్హులకు తప్పక ప్రభుత్వ పథకాల్లో లబ్ది కలిగిస్తమన్నారు. మూడున్నర ఏళ్లలో 98శాతంకు పైగా హామీలు అమలు చేసిన వ్యక్తి సిఎం జగనన్న అన్నారు. కార్యక్రమంలో జడ్పీచైర్మన్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, ఎంపిపి అశ్విని మురుగేష్, జడ్పీటిసి ఎడిఎస్ శరవణ, రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పోరేషన్ ఛైర్మన్ వనిత శ్రీను, వైస్ ఎంపిపి షౌకత్ అలీ, కో ఆప్షన్ సభ్యుడు అప్పు, రైతు విభాగం రాష్ట్ర నేత ఈశ్వర్, ఎంపిడిఒ విజయదత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పైపాళ్యం పిహెచ్‌సి వైద్యాధికారిగా డా॥ సుభాష్‌రాజ్



**కుప్పం, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

కుప్పం మండలం పైపాళ్యం పిహెచ్‌సి వైద్యాధికారిగా డా॥ సుభాష్‌రాజ్‌ను ఉన్నతాధికారులు నియమించారు. ఈమేరకు ఆయనకు నియామక ఉత్తర్వులు అందాయి. గతంలో 104 సర్వీసులోఈయన పనిచేసేవారు. ప్రస్తుతం పైపాళ్యం పిహెచ్‌సిలోసివిల్‌అసిస్టెంట్‌సర్జన్‌గాబాధ్యతలు చేపట్టనున్నారు.

## ఆలయదారి ఆక్రమణలపై ఫిర్యాదు



**కుప్పంరూరల్,అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

మండలంలోని బోదగుట్టపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంకు వెళ్లే దారిలో ఆక్రమణలు తొలగించాలని సోమవారం ఎంఎస్‌పి జిల్లా నేతలు మురుగేష్, రాజ్‌కుమార్, ఎంఆర్‌పిఎస్ జిల్లా కో కన్వీనర్ ప్రకాష్‌లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. గత నెలలో టిటిడి వారు ఇక్కడ ఆలయంకు శంకుస్థాపన చేశారని అయితే కొంతమంది ఆలయంకు వెళ్లే మార్గం మూసేశారని తహశీల్దార్ సురేష్‌బాబుకు వివరించారు. వెంటనే స్పందించిన తహశీల్దార్ ఆర్ఐ రెడ్డెప్పరెడ్డిని సంఘటనా స్థలికి చేరుకుని సర్వేయర్‌తోకలసిపరిశీలించారు. దీంతో రెవెన్యూ అధికారులకు నేతలు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## తప్పుడు పేర్లతో ఉపాధి బిల్లులు కాజేస్తున్నారు



**గుడుపల్లె, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

మండలంలోని కొడతనపల్లి పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో తప్పుడు పేర్లు నమోదు చేసి నిధులను స్వాహా చేస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు బెంగళూరులో పనిచేసే వారిని కూలీలుగా నమోదు చేసి ఫీల్డ్ అసిస్టెంట్ వారి ఖాతాల్లో పడే నగదును తీసుకుంటున్నట్లు రుజువైందన్నారు. ఉన్నతధికారులుస్పందించి ఈ అక్రమాలపై విచారించి తగు చర్యలు చేపట్టాలని కోరారు.

## రైలునుంచి పడి గుర్తు తెలియని మహిళ మృతి!



**కుప్పంరూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

చెన్నై - బెంగళూరు రైలు మార్గంలో మండలంలోని వానగుట్టపల్లి సమీపంలో ఓ రైలు నుంచి జారి పడి గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ నాగరాజు తెలిపారు. మృతురాలి తలభాగం బాగా ఛి ద్రమైందన్నారు. మృతురాలికి సుమారు యాభై ఏళ్ల వయసు ఉంటుందన్నారు. మృతదేహాన్ని పంచనామాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ఇళ్ళ నిర్మాణాలు పూర్తికి చర్యలు : కమీషనర్



**చిత్తూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులు, అనిమిటీ కార్యదర్శులను ఆదేశించారు. కమీషనర్ డాక్టర్ జె.అరుణ సోమవారం దొడ్డిపల్లిలోని జగనన్న హౌసింగ్ కాలనీల్లో ఇళ్ళ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అలాగే లబ్దిదారులను సమన్వయం చేసుకొని వారికి అవసరమైన సహకారం అందించి ఇళ్ళ నిర్మాణాలు త్వరితంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. హౌసింగ్ ఎఇ శ్రీధర్, అనిమిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎంపి క్లినిక్ సీజ్

**యాదమరి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

మండల కేంద్రం యాదమరిలోని ఓ ఆర్‌ఎంపి క్లినిక్‌ను సోమవారం డిప్యూటీ డిఎంహెచ్‌ఓ హరినాథరెడ్డి, పూతలపట్టు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ లోహిత్‌లు సీజ్ చేశారు. ఆర్‌ఎంపి క్లినిక్‌లో ఓ వ్యక్తికి వైద్యం చేసి వికటించడంతో పత్రికల్లో వార్తలు వచ్చాయి. దీనిపై స్పందించిన డిప్యూటీ డిఎంహెచ్‌ఓ హరినాథరెడ్డి క్లినిక్‌నుసీజ్ చేశారు. ఈసమావేశంలోయాదమరిపిహెచ్‌సిసిహెచ్‌ఓలక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాసుకు అంతర్జాతీయ తమిళ్ యూనివర్సిటీ డాక్టరేట్

**పాలసముద్రం, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

గ్రానైట్ ఫ్యాక్టరీలు నిర్వహిస్తూ తమిళనాడు రాష్ట్రం తిరువళ్ళూరు జిల్లా పడమర పళ్ళిపట్టు లయన్స్ క్లబ్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వాసుకు అంతర్జాతీయ తమిళ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను అందజేసింది. వాసు అనాధ శరణాలయాలు, వృద్ధాశ్రమాలకు సేవలు అందించడంతో వాసుకు అంతర్జాతీయ తమిళ్ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.

## ఘనంగా అంతర్జాతీయ నిరాశ్రయుల దినోత్సవం



**చిత్తూరురూరల్, అక్టోబరు 10 ప్రభాతవార్త:**

మెప్మా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సపోర్టు సంస్థ నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతిగృహం నందు అంతర్జాతీయ నిరాశ్రయుల దినోత్సవాన్ని సంస్థ నిర్వాహకులు జోసఫ్ రాజు ఘనంగానిర్వహించారు. నిరాశ్రయులనడుమకేక్‌కట్‌చేసి అందరికీ నూతన వస్త్రాలను అందజేసారు. అనంతరం నిలువ లేని నీడ లేని నిరాశ్రయుల కోసం వసతి గృహాలను ఏర్పాటు చేసారంటూ అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది ప్రమీల, ప్రసన్న, శశిరేఖ, మురళీ కుమారి, శ్రీను, కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ సమస్యల పరిష్కారానికే గడపగడపకు : ఎమ్మెల్యే

**పలమనేరు,అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

ప్రజల సమస్యలను గుర్తించి వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తుందని పలమనేరు ఎమ్మెల్యే డా.వెంకటేగౌడా తెలిపారు. పట్టణంలోని 15వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలోమార్కెట్ కమిటీచైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్రమురళికృష్ణ,నాయకులుచెంగారెడ్డి,మాజీమార్కెట్‌కమిటీచైర్మన్ ప్రహల్లాదా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో వ్యవస్థాపక మనస్తత్వం పెంపొందించాలి

**పలమనేరు,అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

విద్యార్థులలో వ్యవస్థాపక మనస్తత్వం పెంపొందించాలని జిల్లా ఉపవిద్యాశాఖాధికారి చంద్రశేఖర్ ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక ఓఎల్‌ఎల్‌యూపి పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఇఎండిపి శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి లీలారాణి,సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్కేఆర్ జన్మదిన వేడుకలు

**చౌడేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

నిరంతరం పేదల క్షేమాన్ని కోరే ఎస్కేఆర్ దార్శనీకుడని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కుమార్‌రెడ్డి కొనియాడారు. పురాతనదేవాలయాల పునర్నిర్మాణాల దాత, బోయకొండ మాజీ ఛేర్మన్ ఎస్.కె.వెంకట్రమణారెడ్డి జన్మదినం పురష్కరించుకొని స్థానిక బస్టాండులో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు విజయ్‌కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

సూళ్లూరుపేట,కోట,వెంకటగిరి ,బాలాయపల్లి దొరవారిసత్రం,

## రాజకీయ కురువృద్ధుడికి ఘనంగా జన్మదిన వేడుకలు



**ఓజిలి, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

రాజకీయాల్లో తనదైన శైలిని ప్రదర్శిస్తూ ఎదుగుతూ అందరి మన్ననలు పొందారు. ఓజిలి మండలం రాజకీయ కురువృద్ధుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వల్లూరు సూర్యప్రకాష్‌రావుకు సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, కార్యకర్తలు, అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 84వ జన్మదినం సందర్భంగా అటు జిల్లాలో నేతల నుంచి, ఇటు మండల నాయకుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అనంతరం మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వల్లూరు రాజకీయ ప్రస్థానంలో పార్టీ స్థాపించినప్పటి నుంచి మండలంలో 1981 నుంచి రహదారులు లేని గ్రామాల్లో టీడీపీ పట్టు సాధించేందుకు సైకిల్‌పై తిరిగి పార్టీ కార్యకర్తలను తయారు చేసిన ఘనత పొందారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు విజయకుమార్‌నాయుడు, జి.రఘునాథరెడ్డి, వల్లూరు మురళీకృష్ణ, కంకణాల వరప్రసాద్‌నాయుడు, పాడి వెంకటసుబ్బయ్య, ఫ్రాంక్లిన్, దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఎం.మధురెడ్డి, షేక్ ఖలీల్, సరోజనమ్మ, ఓజిలి వెంకటయ్య, సుబ్రహ్మణ్యంరాజు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

## తడకండ్రిగలో గడప గడపకు సంజీవయ్య



**తడ, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

తడ మండలంలో మేజర్ పంచాయతీ అయిన తడకండ్రిగ గడప గడపకు కార్యక్రమాన్ని సోమవారంతో నాలుగు రోజులు పూర్తి అయింది. సూళ్లూరుపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు కిలివేటి సంజీవయ్య ఈ పెద్ద పంచాయతీలో ఇల్లిల్లూ తిరిగారు. ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేశారు. సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పలుచోట్ల కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ కొన్ని కార్యక్రమాలలో పాలు పంచుకున్నారు. సోమవారం ఒక చోట దోసెలు పోశారు, మరోచోట చిన్నారిని ఎత్తుకొని ముద్దుచేశారు. ఇటీవల ఈ పంచాయతీలో వైసీపీలో ఉన్న వర్గ విభేదాలను కూడా పరిష్కరించే దిశలో సంజీవయ్య అందరినీ కలుపుకొని గడప గడపకు నడిచారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన, ఓడిన అభ్యర్థులను సైతం ఒక్కచోటకు చేర్చగలిగారు. సోమవారం తడకండ్రిగలోని నిప్పో కాలనీ, కోనేటిమిట్ట, సున్నపుబట్టీ, చర్చివీధి, బజారుసెంటర్ తదితర చోట్ల గడప గడపకు కార్యక్రమం కొనసాగింది. ఎంపీపీ కొళవి రఘురెడ్డి, జడ్పీటీసీ ఇందుమతి, డీసీఎంఎస్ డైరెక్టర్ గండవరం సురేష్‌రెడ్డి, సర్పంచ్ జయప్రద, ఉప సర్పంచ్ ఆఫ్రిది, మండల ఉపాధ్యక్షుడు కె.వెంకటేష్, పార్టీ నాయకులు శేఖర్‌బాబు, రాజ కుమార్, జయకుమార్, తిరుమూరు రవిరెడ్డి, ఎన్.శ్రీనివాసులు, ఉచ్చూరు మునుస్వామిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మునిరత్నంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోటలో తెదేపా రిలే నిరాహార దీక్షలు

**కోట,అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

వైద్య విద్యకు వైద్య సేవలకు అధిక ప్రాధాన్యనిస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించబడిన ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరును తొలగించి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టడాని నిరశిస్తూ కోటలో సోమవారం ఆర్టీసీ బస్టాండు వ్ద తెదేపా నాయకులు, కార్యకర్తలు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు.. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్‌జిల్లా తెదేపా కార్యదర్శి, తూపిలి రాధకృష్ణారెడ్డి, మాట్లాడుతూ వైకాపా దుర్మార్గమైన చర్యలకు పాల్పబడుతోందని ఆరోపించారు. ఈ దీక్షలో తెలుగు రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి, పలగాటి భాస్కర్ రెడ్డి , తెదేపా తిరుపతి పార్లమెంట్ మైనార్టీసెల్ అధ్యక్షులు షేక్. జిలీల్ ఆహ్మద్,కోట మండల తెదేపా అధ్యక్షులు ఎం.సర్వోత్తమ్ రెడ్డి,జిల్లా బిసి సెల్ కార్యదర్శి, తీగల సురేష్‌బాబు, జిల్లా ఎసీససెల్ కార్యదర్శి, మర్రిపోలయ్య,తెదేపా మండల బిసి సెల్ అధ్యక్షులు కందల భాలకృష్ణయ్య, చిట్టమూరు మండల తెదేపా అధ్యక్షులు గణపతి కిషోర్‌నాయుడు, వాకాడు,మండల తెదేపా అధ్యక్షులు దూవ్వూరుమధుసూదన్ రెడ్డి,వెంకనపాళెం సర్పంచ్ కె,మధుసూదన్ యాదవ్, ఎంపిటిసి ద్వార సురేష్, వెంకటకృష్ణరెడ్డి, ప్రధాన కార్యదర్శి, చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ పురిణిశ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌బీకేఆర్‌లో బీటెక్ సీటు వచ్చిందంటే ఉపాధి వచ్చినట్లే



**కోట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సీటు వచ్చిందంటే ఆ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు వచ్చినట్లే అని కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు ఓ ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. కళాశాల స్థాపించిన 40 ఏళ్ల ప్రస్థానంలో ఇక్కడ చదివిన విద్యార్థులు ప్రపంచ దేశాల్లో వివిధ రంగాల్లో ఉన్నారని తెలిపారు. 42 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన ఎన్‌బీకేఆర్‌కు ఎన్నో జాతీయ స్థాయి గుర్తింపులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని పేర్కొన్నారు. తమ కళాశాలలో ఎంతో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. తమ కళాశాలలో సాంకేతిక విద్యతో పాటు అనేక సెమినార్లు, పోటీలు, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్‌తో పాటు ప్రత్యేకమైన క్రీడా విభాగం ఉన్నాయని చెప్పారు. కళాశాల అభివృద్ధికి తమ కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ ముందుకు నడుపుతున్నారని తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు అనేక బహుళ జాతి కంపెనీలలో ఉపాధి పొందారని చెప్పారు. నాలుగేళ్ల పాటు విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం విద్యనభ్యసిస్తే వారి జీవితం బంగారుబాట అవుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ బిడ్డలు ఏమి చదువుతున్నారన్నది ఎప్పటికప్పుడు తెలుసుకుంటే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు కళాశాల యాజమాన్యం ఆతిథ్యం ఇచ్చారు.

## పట్ట భద్రుల ఓటర్లు నమోదు చేసుకోవాలి



**కోట, అక్టోబరు 10 ప్రభాతవార్త :**

తూర్పురాయలసీమ శాసన మండలి పట్టబద్రుల అభ్యర్థిగా పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి పోటీ చేస్తున్నారని ఆయనను మంచి మెజారిటితో ి గెలించాల్సిన భాధ్యత పట్టభద్ర లు ఓటర్లుపై ఉందని వైకాపా సిఇసి సభ్యులు కొడవలూరు ధనుంజయరెడ్డి చెప్పారు. సోమ వారం స్దానిక మండల పరిషత్ కార్యలయాలం వద్ద ఆయా గ్రామాల వైకాపా నాయకులతో ఆయన మాట్లాడారు. ఆయన వెంట చేవూరి నాగేశ్వరరావు, పుట్టా నారయణ, కోటా రెడ్డి, మాజి జలసంఘం అధ్యక్షులు పచ్చా శివరామనా యుడు,ఊనుగుంటపాళెం సొసైటి చైర్మెన్ హనుమంతరెడ్డి, సుబ్బారాయులు రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి



**వాకాడు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**

వాకాడు మండలంలోని పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించు కున్నందుకు ప్రతి పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని వాకాడు సొసైటీ అధ్యక్షులు కొడవలూరు దామోదర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఏఎంసి కార్యాలయం లోని మండల స్థాయి ఎంపిటిసిలు సర్పం చులు, వైకాపా ముఖ్య నాయకులకు, కార్యకర్త లకు పట్టభద్రులు నాయకులు అందరం కలిసి అత్యధిక మెజార్టి తీసుకొస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు దువ్వూరు విజయ్ భాస్కర్ రెడ్డి, సర్పం చులు ఎస్. మధుసూధన్ రెడ్డి, వెంకటరత్నం, నాగరాజు, నాయకులు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, సుధాకర్‌నాయుడు,వాకాడు,వాకాటిరవికుమార్, శేఖర్, నల్లపురెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


## నాగేటి ఎమ్మెల్సీ నివాళి



**చిత్తూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

ఉపాధ్యాయ హక్కుల కోసం పోరాటం చేస్తూ మృతి చెందిన నాగేటి నారాయణకు జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో ఎమ్మెల్సీ యండవల్లి శ్రీనివాసులురెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శిగా వుంటూ నాగేటి నారాయణ ఉపాధ్యాయ ఉద్యమానికి సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుధాకర్‌రెడ్డి, జివి రమణలు, గౌరవ అధ్యక్షులు సోమశేఖర్‌నాయుడు, సహ అధ్యక్షురాలు రిహానాబేగం, జిల్లా కార్యదర్శులు రెడ్డప్పనాయుడు, దక్షిణామూర్తి, ఎస్‌పి భాషా, బిల్లా నాయుడు, పార్థసారథి, రమేష్‌నాయక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్పందనకు 37 సమస్యలు



**చిత్తూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రతిసోమవారం ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే పోలీస్ స్పందన కార్యక్రమంకు ఈ వారం జిల్లా నలుమూలల నుండి 37 మంది సమస్యలపై ఎస్పీ రిశాంత్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సమస్యలను స్వీకరించిన ఎస్పీ రిశాంత్‌రెడ్డి సత్వరం పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ అడ్మిన్ ఎస్పీ జగదీష్, పోలీసు అధికారులు పాల్గొన్నారు. పోలీస్ స్పందన కార్యక్రమంలో ఆస్తి తగదాలపై అత్యధికంగా 17, కుటుంబ తగదాలు 8, ఫోర్జరీ 4, వేధింపులు 4, చీటింగ్ 2, పోలీసు సేవలపై 2 ఫిర్యాదులు అందాయి

## స్పందనకు 14 సమస్యలు



**చిత్తూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో చిత్తూరు నగర సమస్యల పరిష్కారం కోసం సోమవారం కమీషనర్ డాక్టర్ జె.అరుణ నిర్వహించిన స్పందన కార్యక్రమంకు 14 సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలను పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కమీషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగంకు సంబంధించి 7, ప్రణాళిక విభాగం4,ప్రజారోగ్యం,మెప్మా, ప్రధాన కార్యాలయంకు సంబంధించి ఒకొక్క అర్జీ కమీషనర్‌కు అందాయి.

## నేలభావిలోపడి ఇంటర్ విద్యార్థి మృతి!

**నాయుడుపేటరూరల్ అక్టోబరు 10 ప్రభాతవార్త ;**

నాయుడుపేట మండలంలోని మిట్టకండ్రిగ గ్రామంలో ఇంటర్ చదువుతున్న సుంకర దీపిక (16) నేల బావిలోపడి ఆదివారం రాత్రిమృతి చెందినది. పోలీసుల సమాచారం మెరకు వివరాలిలా ఉన్నాయి. నాయుడుపేట మండలం మిట్టకండ్రిగ గ్రామానికి చెందిన సుంకర దీపిక నాయుడుపేట ఓ ప్రైవేటు కాలేజిలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. ఆదివారం సెలవుకావడంతో తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండాలన్న ఉద్దేశంతో తమకున్న గొర్రెలను తోలుకిని పంట పొలాల్లోనికి మేతకు వెళ్ళింది. పంటపొలాల్లో గొర్రెలను మేపుతుండగా దాహం వేయడంతో నేలబావి దగ్గరకు వెళ్ళి నీళ్ళు తాగుతూ ప్రమాదవశాత్తు కాలుజారి నేల బావిలో పడిపోయింది. సాయంత్రం అయిన దీపిక ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు హడావిడిగా పంటపొలాల్లో ఎంతవెతికిన దీపిక ఆజూకి తెలియకపోవడంతో పోలీసు,రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకొన్న తహసిల్దార్ రాజేంద్ర,సిఐ ప్రభాకర్‌రావు,ఫైర్ సిబ్బందితో కలిసి బాలిక కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నేలబావి దగ్గర బాలిక షెటర్, కర్ర, చెప్పులు ఉండటంతో బావిలో పడివుండవచ్చున్న అనుమానంతో గ్రామస్తుల సహయంతో బావిలో ఎంత వెతికిన రాత్రి సమయంలో ఆచూకి తెలియకపోవడంతో మోటార్లు పెట్టి ఏడుగంటలపాటు శ్రమించి బావిలో నిటిని బయటకు తోలేయడంతో బాలిక మృతదేహం లభ్యమైంది. బాలిక మృతదేహాన్ని పంచనామ నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దీపిక మృతిచెందడంతో మిట్టకండ్రిగలో విషాదచ్ఛాయలు అమలుకున్నాయి. దీపిక మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు రోదన సలువురిని కంతతడి పెట్టించింది. నాయుడుపేట సిఐ ప్రభాకర్‌రావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

